# వేములపల్లిలో ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ గోదాం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శంకుస్థాపన

## స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో భూమిపూజ



వేములపల్లి ఆగస్టు 6( వాయిస్ టుడే): మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఫుడ్ గ్రెయిన్స్ స్టోరేజ్ గోదాంనిర్మాణ పనులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ నిర్వహించి అధికారికంగా ప్రారంభించారు ఇట్టి సభకు స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వేములపల్లి మండలంలో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం ఏర్పాటు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. పంటలను శాస్త్రీయ పద్ధతిలో భద్రపరిచే సౌకర్యం కల్పించడం ద్వారా నిల్వ నష్టాలు తగ్గడమే కాకుండా, రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతతో నిల్వ ఉంచుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక నిల్వ సదుపాయాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్,లు స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం

రాయికల్, (వాయిస్ టుడే): తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా రాయికల్‌లోని శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సంఘం సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మానాల వెంకటి, ప్రధాన కార్యదర్శి కొమురోజు వెంకట రాములు, కోశాధికారి మానాల శ్రీహరి, సభ్యులు పిప్పోజీ మహేందర్ బాబు, గట్టిపెల్లి నరేష్ కుమార్, పాలిక రవీందర్, శ్రీ గద్దె రాజు, గొల్లపల్లి వెంకటరమణ, సుతారి కిషన్, చింతల అజయ్ కుమార్, మగ్గిడి మురళి, కొత్తపల్లి లింగమూర్తి, కిషన్, అంజయ్య, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ దయ ప్రజల అందరిపై ఉండాలి

### నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : పోచమ్మ తల్లి ఆశీస్సులు దయ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అందరిని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలగాలని నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు హత్నూర మండల పరిధిలోని కాసాల శివారులో గల పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి జాతర వేడుకల్లో పాల్గొన్నారు. జాతర ఉత్సవాలకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కుబడును చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు జయశంకర్

మక్తల్ ఆగస్టు 06 వాయిస్ టుడే ప్రతినిది: మక్తల్, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కొనియాడారు. జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, మలిదశ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనే లక్ష్యంగా జీవితాంతం కృషి చేసిన జయశంకర్ సేవలు చిరస్మరణీయమని, సబ్బండ వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహగౌడ్, బీఆర్ఎస్ నాయకులు చిన్న హన్మంతు, మహిపాల్‌రెడ్డి, జుట్ల శంకర్, శివారెడ్డి, ఎల్లారెడ్డి, కుమ్మరి రవికుమార్, ఈశ్వర్ యాదవ్, గార్లపల్లి నర్సింహారెడ్డి, నేతాజీ రెడ్డి, ఎలిగండ్ల బాలప్ప, కర్రెం అంజి, జె. సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలకృష్ణకు ఆత్మీయ మిత్రుల సన్మానం

హుజూర్‌నగర్: ఆగస్టు, 06 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్‌నగర్ కోర్ట్ కు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణను గురువారం ఆత్మీయ మిత్రబృందం అధ్వర్యంలో ఘనంగా శాలువ గజామాలతో సన్మానం చేశారు. కోర్ట్ ను ఆశ్రయించే సబ్బండ వర్గాల ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందించాలని భవిష్యత్ లో కుక్కడపు బాలకృష్ణ మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సబ్ ఇన్స్పెకర్ దొంతగాని నాగేశ్వరరావు, రేపాకుల మురళీ దుగ్గి బ్రహ్మం, రేపాకుల కోటయ్య, చిలకరాజు లింగయ్య అజయ్ కుమార్, వడ్లాణపు గురవయ్య, దుగ్గి ఉషశ్రీ చిక్కుళ్ళ గోవింద్ ఇందిరాల రామకృష్ణ రేపాకుల నరసింహ, రామకృష్ణ, వడ్లాణపు రామకృష్ణ చిలకరాజు సైదులు దుగ్గి వేణు, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క సోమయ్య గౌడ్

హుజూర్‌నగర్, ఆగస్టు,06 (వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని, జీవో నెం.12ను రద్దు చేసి కార్మికులకు సంక్షేమ పథకాలను నేరుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని, వృద్ధాప్య పెన్షన్, ప్రమాద బీమా, ప్రసూతి, వివాహ, విద్యా సహాయాలను పెంచి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 10న హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమానికి హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల భవన నిర్మాణ కార్మికులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పాలకీడు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ధనావతు నెహ్రూ గరిడేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు జంజనం కోటేశ్వరరావు నందిపాటి నరహరి మేళ్లచెరువు మండల అధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్ నేరేడుచర్ల మండల అధ్యక్షులు యాదవ శ్రీనివాస్ మఠంపల్లి మండల అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా కస్తాల హుజూర్నగర్ మండల కోశాధికారి కష్టాల శాంతయ్య టౌన్ కోశాధికారి కంచుపాటి రాంబాబు షేక్ నాగుల్ మేరా ఉప్పతల్ల రామకృష్ణ ధర్మయ్య ఉమాదేవి తదితరులు హాజరయ్యారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం టీచర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### పిఆర్ టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ యాదవ్

మహబూబ్నగర్ జిల్లా (ప్రతినిధి) ఆగస్టు 6 (వాయిస్ టుడే) : జడ్చర్ల /(నవాబు పేట్ )పిఆర్ టి యు టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ నవాబు పేట్ మండల కేంద్రంలో సందర్శించిన పిఆర్ టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలను పై మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పి ఆర్ సి , డి ఎ, 2003 డీఎస్సీ ఓ పి ఎస్ ప్రకటించి, జిపిఎఫ్, ఈ ఎల్ ఎఫ్ బకాయిల తక్షణ చెల్లించాలని'కేజీబీవీ ఉద్యోగుల టైం సోషల్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, మాట్లాడుతూ సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 1 తేదీన జరిగే మహా ధర్నా లో అందరూ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సదాశివుడు , కృష్ణ సాగర్ శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు శశి కిరణ్ , జిల్లా కార్యదర్శి అమర్ నాథ్ , ఓం ప్రకాష్ , మండల ఉపాధ్యక్షులు రామచంద్రయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ కింద రూ.1.50 ఒక్క లక్ష యాభై వేలు

### ఎల్ఓసీ అందజేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే. మాణిక్‌రావు




ఝరాసంగం, ఆగస్టు 6 (వాయిస్ టుడే): ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝరాసంగం మండల కేంద్రానికి చెందిన మల్దర్ సంగమేశ్వర్ (తండ్రి శంకరయ్య)కు అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద రూ.1,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) మంజూరైంది. మంజూరైన ఎల్ఓసీని గురువారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఝరాసంగం గ్రామ సర్పంచ్ బాల్‌రాజ్, నాగేశ్వర్, సజ్జన్, శ్రీను పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు సంగమేశ్వర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఆపద సమయంలో అండగా నిలిచి అత్యవసర వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## నూతనంగా వచ్చేసిన ఎస్ఐని సన్మానించిన బిజెపి నాయకులు

మాడుగులపల్లి ఆగస్టు 6 (వాయిస్ టుడే ) బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో మాడుగులపల్లి మండల నూతన ఎస్ ఐ గా విధులు నిర్వహించడానికి విచ్చేసిన పి. సురేష్ యాదవ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం సాగర్ అసెంబ్లీ కన్వీనర్ కడియం సైదులు మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్ వివిధ మోర్చాల అధ్యక్షుళ్ళు మండల నాయకులు బూతు అధ్యక్షుళ్ళు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూర్‌లో పారిశుద్ధ్య పనులకు సర్పంచ్ శ్రీకారం



ఝరాసంగం, ఆగస్టు 6: సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కొల్లూర్ గ్రామంలో ఆదివారం జరగనున్న బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో విస్తృతంగా పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్ ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో ప్రధాన రహదారులు, కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను శుభ్రం చేయించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలను శుభ్రపరచడంతో పాటు, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బోనాల పండుగకు గ్రామానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా పారిశుధ్య కార్యక్రమంలో సహకరించి, పండుగను భక్తిశ్రద్ధలతో మరియు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించాలని ఆయన కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించిన జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్



ఝరాసంగం ఆగస్టు 6 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం జహీరాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన జీవితాంతం శాస్త్రీయంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేశారని కొనియాడారు. నేటి యువత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చూపిన దూరదృష్టి, నిబద్ధత, త్యాగస్ఫూర్తి ప్రతి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్, కౌన్సిలర్లు జహంగీర్, ఖాజామియా, తంజీమ్, జమీలుద్దీన్, శ్రీధర్ రెడ్డి, అక్రమ్, గౌస్ గౌరీ, రఫీ తదితరులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పాల్గొన్నవారు సంకల్పం వ్యక్తం చేశారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**